# ఏర్పరచబడిన జనాంగమైన ఇశ్రాయేలు

**Israel the Chosen race**

ఇతర కరపత్రములకొరకు ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:

**క్రిస్టడెల్ఫియన్స్**

జి.పి.ఒ.బాక్స్ - 159,హైదరాబాదు (ఆ.ప్ర.) 500 001, ఇండియా.

# ఏర్పరచబడిన జనాంగమైన ఇశ్రాయేలు

# Israel the Chosen race

**నీ దేవుడైన యెహోవా భూమిమీదనున్న సమస్త జనములకంటే నిన్ను ఎక్కువగా ఎంచి, నిన్ను తన స్వకీయజనముగా ఏర్పరచుకొనెను.**

**(ద్వితి.కా. 7:6).**

## ఏర్పరచబడిన జనాంగమైన ఇశ్రాయేలు

**Israel the Chosen race**

భూమి మీద సకల వంశములలోను మిమ్మును మాత్రమే ఎరిగియున్నాను (ఆమోసు 3:2) అనుపై వచనము ఇశ్రాయేలు రాజ్యమునుగూర్చి మాట్లాడుచు వారు ఏర్పరచబడిన జనాంగమగుటకు కారణముకూడా దేవుడు వివరించి చెప్పాడు. 3,500 సంవత్సరముల యూదుల చరిత్ర అద్భుతమైన రీతిగా వారెట్లు తమ జీవితాన్ని సాగించగలిగిరో వివరించుచున్నది. వారెల్లప్పుడు తమ శత్రువులను తమ కాళ్లక్రిందనుంచుకొనుచు వచ్చారు. వారెన్నడు అరబ్లయెదుట ఓడిపోలేదు.

ఇశ్రాయేలు అను ఈ ఒక్క దేశమే ఒకే మనుష్యునిద్వారా ఉద్భవించిన జనాంగమైయున్నది. కల్దీయుల దేశములో ఊరు అను పట్టణవాసియైన అబ్రాహాము అనునతనిని దేవుడు పిలచి తన దేశమును విడచి కానాను దేశమునకు వెళ్ళమని చెప్పను. ఆ వాగ్దాన భూమిలో తాను చాలా కాలము నివసించిన తరువాత అబ్రాహామునకు ఇస్సాకు అను కుమారుడు కలిగెను. ఇస్సాకునకు యాకోబు పుట్టెను. ఈ యాకోబు ఇశ్రాయేలు అని పిలువబడెను. వంశపు మూలపురుషులైన ఈ ముగ్గురి నుండి ఈ వంశము అభివృద్ధిచెందెను. ఈ ముగ్గురికి కూడ దేవుడు వాగ్దానముచేసెను. ఈ వాగ్దానము మూడు విధములుగా తన సంతతికి చేయబడెను. ఒకటి – వారి వంశము వారు గొప్ప దేశముగాను, రెండవదిగా – వారి వంశముద్వారా ఆత్మీయ అనుభవమునుకలిగి విశ్వాసముద్వారా అబ్రాహాము కుమారులని (గలతీ 3:7) వాగ్దానముపొంది స్వాస్థ్యములో భాగము పొందగలరని నూతన నిబంధన చెప్పుచున్నది. మూడవది – నీ సంతానముద్వారా (ఆది.కా. 22:17) అని ప్రత్యేకమైన వంశములు నెరవేరుట.

యాకోబుకు కలిగిన పండ్రెండుమంది కుమారులు పండ్రెండు జాతులకు మూలపురుషులై వారి పేర్లు పెట్టబడెను. ప్రమాణికమైన ఈ ప్రజల అభివృద్ధినిగూర్చి బైబిలునందు ప్రత్యేకముగా చిత్రించబడినది. ఇది కల్పితముకాదు లేక ఆచారయుక్తమైన మరి ఏ అసత్యానికి అంటుకొనకుండా, సత్యాన్ని బద్రపరచిన గ్రంథమైయున్నది. కాని, ఇశ్రాయేలీయులెన్నడు దీనినిగూర్చిన ప్రస్తావనే లేకుండిరి. యూదుల ఆచార వ్యవహారాలు,

స్థితిగతులను తెలిసికొనుటకు బైబిలుతప్ప వేరొక గ్రంథములేదు.

## బైబిలు గ్రంథ నిజత్వము

**The True Bible**

ఇశ్రాయేలీయుల చరిత్రలోని ప్రధాన భాగమంతయు దేవుని ఉద్దేశాన్ని సూచిస్తుంది. నిజమైన అభిమతానికి ఇశ్రాయేలీయులు సంరక్షకులుగా నియమింపబడ్డారు. తాను భూమిని, అందలి మానవాళిని సృష్టించి వారియెడల తన నిర్ణయమేమైనయున్నదో అను విషయాన్ని తన ప్రజలైన ఇశ్రాయేలీయులద్వారా వారి ప్రవక్తలద్వారా రాజుల ద్వారా దేవుడు మాట్లాడి తెలియజేసెను. (యూదులలో అత్యున్నతమైనవాడైన యేసు క్రీస్తు రక్షణ యూదుల పరమైనదని (యోహాను 4:22) నిర్ధారణచేసెను).

ఆయాదేశాలపై ఇశ్రాయేలీయులు పొందిన జయాపజయాలు, అభివృద్ధి క్షీణతలన్నియు ప్రత్యక్షముగా దేవుని ఆధీనమందుండెను. ఆ విధముగా ఇప్పుడు కూడ ఉన్నది. అయినను ఇశ్రాయేలీయులు దేవుని తృణీకరించినను ఆయన వారిని వదలక ముందుగా తాను నిశ్చయించిన తన ఏర్పాటుచొప్పున గమ్యస్థానానికి వారిని నడిపించుచున్నాడు. వారి అవిధేయత, ధర్మశాస్త్రాన్ని నిరాకరించినను దేవుడు వారిని గూర్చి భూమిమీద సకల వంశములలోను మిమ్మును మాత్రమే నేను ఎరిగియున్నాను గనుక మీరుచేసిన దోషక్రియలన్నిటినిబట్టి మిమ్మును శిక్షింతును (ఆమోసు 3:2).

ఈ విషయాలు గుర్తించుటకు సులువుగా లేకున్నను ఇశ్రాయేలీయులు భూతభవిషత్‌లలో దేవుని రాజ్యమైయున్నారు. మొదట మోషేకు దేవుడు నేర్పిన ధర్మశాస్త్రముద్వారా ఈ రాజ్యము పాలింపబడెను. వారు ఐగుప్తును విడచి తిరిగి కానాను దేశానికివచ్చి దానిని పొందుట అదృష్టవశాత్తు సంపాదించుకొనినది కాదు. లేక తమదికానిదానిని ఆశించలేదుగాని వారి ఉపయోగము కొరకు ముందు కానానీయులచేత మార్గము సిద్ధముచేయించెను. దేవుడు ఆ ప్రదేశాన్ని ఎన్నుకొనెను. ఇశ్రాయేలీయులను దేవుని యొద్దనుండిగాని, బైబిలు నుండిగాని ఎవరు వేరుపరచలేదు మరేయితర కల్పితాన్ని సృష్టించలేదు ఏలయనగా బైబిలు దైవవాక్కు

## పూర్వచరిత్ర

**The early History**

బైబిలు నందలి మొదటి ఐదు పుస్తకములు ప్రాచీన చరిత్రకు సంబంధము కలిగి, ఋజువుచేస్తు ఖచ్చితమైన నిదర్శనాలనిస్తుంది. యాకోబు కుమారుడైన యోసేపుపైతన అన్నలు ద్వేషము, అసూయ కలిగి అతనిని ఐగుప్తుకు బానిసగా అమ్మివేసిరి. దేవుడతనిని దీవించినందున అతడు అనేక కష్టములగుండా ఓపికతో నడచినందున అతడు ఐగుప్తునందు బలమొందినవాడై రాజైన ఫరో తదుపరి అధికారము కలవాడాయెను. కరువు సంభవించుటచేత, యాకోబు తనకుటుంబము ఆహారముకొరకు, ఐగుప్తుకు వెళ్ళిరి. వారు అచ్చట గోషేను అను ప్రదేశమందు నివసించి గొప్ప సమూహముగా అభివృద్ధిజెందిరి. కాని యోసేపు అనంతరము తన వంశపువారి నెవరిని ఐగుప్తునందు అధికారులుగా నియమించక, ఐగుప్తీయులకు బానిసలుగా చేసుకొనిరి. వారి చెర రాను రాను గొప్పదైనందున సహాయము కొరకు దేవుని ప్రార్థించగా ఆయన వారిని విడిపించుటకు మోషేను తమ జాతీయ నాయకునిగా నియమించి పంపెను. అయినను దేవుడు ఐగుప్తీయులమీదకు పది విధములైన కఠిన శిక్షలను రప్పించునంతవరకు రాజైన ఫరో ఇశ్రాయేలీయులకు విడుదల కలిగించలేదు. చివరిగా ఐగుప్తీయుల జ్యేష్టకుమారుడు చచ్చునట్లు దేవుడు కీడు రప్పింపగా రాజైన ఫరో కుమారుడు చనిపోవుటచే ఇశ్రాయేలీయులను త్వరగా పంపుటకు వత్తిడిచేసెను. కానీ ఇశ్రాయేలీయులు అట్టి కీడులో పడకుండా దేవుడు వారికొక ప్రత్యేకమైన పస్కా అను విధిని నిర్ణయించెను.

పస్కా అను ఈ సంస్కారమును ఇశ్రాయేలీయులు గుర్తించి ఎర్రసముద్రమును అడ్డముగాదాటి అరణ్యముగుండా తమ పితరుల వాగ్దాన భూమిలోనికి పయనించిరి. ప్రయాణమందు వారు సీనాయి పర్వతముదగ్గర దిగినప్పుడు దేవుడు మోషేతో మాట్లాడుటకు సీనాయిపర్వతము ఎక్కవలెనని చెప్పెను. పర్వతముమీద దేవుడు మోషేతో ఇశ్రాయేలీయులనుగూర్చి మాటలాడుచు వారెట్లు ప్రత్యేకమైన తన ప్రజలైయుండవలెనో అనువారి వ్యక్తిగత జీవితమును గూర్చి రాజకీయ జీవితమును గూర్చి క్రమమైన రీతుల సంపూర్ణ ధర్మశాస్త్రమునిచ్చెను. ఇట్టివిధమైన మోషే ధర్మశాస్త్రమును వారికిని వారి

దేశమునకును న్యాయచట్టముగా నియమింపబడెను. ఈ చట్టానికి ఎవరు విధేయులగుదురో వారు దీవింపబడెదరు. ఎవరు తృణీకరింతురో వారు శిక్షకు గురియగుదురని కూడా చెప్పబడెను. ఇశ్రాయేలీయుల స్థితిగతులు దేవుని ఆధీనమందున్నవని (లేవి.కా. 26; ద్వితి.కా. 28) అధ్యాయములందు చదువగలము. సీనాయి పర్వతమువరకు వారు యాకోబు కుటుంబముగానుండి, అచ్చటినుండి వారు దేవుని రాజ్యముగానై ఆయనద్వారా పాలించి నడిపింపబడిరి. తమ దేవునియెడల విధేయులై ఆయనను తృణీకరించిరి గనుక దేవుడు వారిని శిక్షించెను. గాని తన వాగ్దానము ప్రకారము వారిని కానాను దేశమునకు తీసుకొనిపోయి అచ్చట నివాసులను ఆశ్చర్యకరముగా ఓడింపజేసి ఆ దేశాన్ని వారికిచ్చెను.

యెరికోపట్టణాన్ని వారు జయించుట ఒక ఉదాహరణయైయున్నది. మోషే అరణ్యముగుండా పయనించుట చాలించిన తరువాత యెహోషువాకు భాధ్యత అప్పగించి మరణించెను. అప్పుడు యెహోషువా వారికి మొదటి న్యాయాధిపతియై వారి దేశాన్ని దైవజ్ఞానానుసారంగా వారి వారి జాతుల ప్రకారము పంచి ఇచ్చెను. వారు అట్టి ఆధిక్యతకలవారైనను దేవునిపై తిరుగబడి విగ్రహారాధికులై మల్చినరాళ్ళను, కర్రలను పూజించుచు వచ్చుటచేత నిజమైన దేవుని ఇతరులు గ్రహించుటకు కారణమాయెను. (ఇది యూదా అరబ్‌ల చరిత్రను వివరిస్తుంది) అందుచేతనే మీ అతిక్రమములనుబట్టి మిమ్మును శిక్షించెదననెను. అష్షూరు, బబులోను, రోమా, టర్కి, బ్రిటన్, రష్యా మరియు జర్మని దేశాలు ఒకరితరువాత మరొకరు ఇశ్రాయేలీయుల రాజ్యాన్ని తమ అధికారముతో వినియోగించుకొనిరి ఆ విధముగా దేవుడు వారిని శిక్షించినను యూదులు తన ప్రత్యేకమైన జనాంగముగా వేరుచేసాడు.

యూదుల న్యాయాధిపతులచేత ఏలబడిన కాలచరిత్రనుగూర్చి న్యాయాధిపతుల గ్రంథము, సమూయేలు మొదటి గ్రంథము చెప్పుచున్నది. యెహోషువా, సంసోను, గిద్యోను వంటి న్యాయాధిపతులనేకులు ఆ రాజ్యాన్ని తిరిగి దేవునియొద్దకు తీసుకొనివచ్చిరి. వారందరిలోను సమూయేలు చివరివాడు. అతడు న్యాయాధిపతిగానున్నప్పుడు, తమ్మునేలుటకు ఒక రాజును నియమించునట్లు దేవుని వేడుకొనమని యూదా పెద్దలందరు, సమూయేలును కోరిరి. వీరికోరకు సరియైనదికావచ్చును కానీ దేవుడే వారిపై రాజుగానున్నాడని తెలిసియు క్రమానుసారమైన ఆయన పాలనను తృణీకరించి మానవపాలన కావలెనని కోరిరి. అందుకు యెహోషువా సమూయేలుతో – వారు నిన్ను విసర్జింపలేదుగాని తమ్మును ఏలకుండా నన్నే విసర్జించియున్నారు అనెను. (1సమూ. 8:7).

దేవుడు వారికోరికను మన్నించి చివరకు సౌలును ఇశ్రాయేలీయులకు రాజుగా అంగీకరించెను. గాని దేవునియెడల సౌలు అవిధేయతను చూపినందున దేవుడతనిని తృణీకరించెను. సౌలు అనంతరము గొఱ్ఱెలకాపరియైన దావీదును వారికి రాజుగా చేయమని సమూయేలునకు దేవుడు సలహాయిచ్చెను. ఇతనిద్వార రాజ్యము అభివృద్ధిచెంది, అనేకమంది శత్రువులను ఓడించెను.

## దావీదునకుచేసిన వాగ్దానములు

**The Promises to David**

దావీదుయెడల సత్ప్రవర్తనగలవాడగుటచే, దేవుని ఆరాధించుటకు, దేవాలయమును కట్టి అందు మందసమునుంచుటకు ప్రధానకోరిక గలవాడాయెను. కాని దేవుడు తన కోరికను సాగింపనీయలేదు. అయినను దేవుడు దావీదు వంశమును తనకు శాశ్వతముగానుండు గృహముగా కట్టెదనని అతనికి వాగ్దానముచేసెను. అనగా దావీదు సంతతిలో ఒకడు చిరకాలము ఆ రాజ్య సింహాసనముపై కూర్చుండి మహిమతోను, శక్తితోను ఏలునని చెప్పెను (2సమూ. 7:12-16).

నీ దాసుడనైన నా సంతానమునకు కలుగబోవు దానినిగూర్చి నీవు సెలవిచ్చియున్నావు (2సమూ. 7:19) అని తనకివ్వబడిన వాగ్దానాన్ని గుర్తించెను, సంపూర్ణ శక్తివంతుడైన మెస్సయా తమ రాజ్యాన్ని ఏలనైయున్నాడను నిరీక్షణ ఇశ్రాయేలీయులకు ప్రధానమైనదాయెను. మనకు కుమారుడనుగ్రహించబడెను (యెషయా 9:6) అని యెషయా దావీదునకు నీతి చిగురు మొలిపించెదను (యిర్మీయా 33:15) అని ఆశ్చర్యకరుడైన దావీదు కుమారునిగూర్చిన తమ నిరీక్షణను చిత్రీకరించెను. దావీదు కుమారుడైన సొలొమోను రాజైనను అతడు తన తండ్రి అడుగుజాడలలో నడువలేదు, తన అవిధేయతవల్ల, విగ్రహారాధనవల్ల తన మరణానంతరము రాజ్యము రెండు భాగములుగా విభజింపబడునని దేవుడు తెలియజేసెను.

## రాజ్యము విడదీయబడిన తీరు

**The Divided state of the Kingdom**

ఈ రాజ్యమును, ఉత్తరమందున్న ఇశ్రాయేలీయుల పదిగోత్రములు ఒక రాజ్యభాగముగాను, ధక్షిణమందున్న యూదా గోత్రము ఒక రాజ్యభాగముగా ఆయెను. తదుపరి ఇశ్రాయేలీయులు రానురాను విధేయతలేని రాజ్యమైనందున అష్షూరీయులు, బబులోనీయులు వారిని చెరబట్టి బానిసలుగా చెరలోనికి తీసుకొని పోవునట్లు దేవుడు వారిని శిక్షించెను. ఇక బలహీనులైన యూదులు మాత్రము అచ్చట నివసించిరి గాని శక్తిమహిమ ఇశ్రాయేలీయులలోనుండి వెడలెను. తదుపరి యెరూషలేమును అనేకులు పట్టుకొనుటచేత ఎవ్వరును దానిని పూర్తిగా పాలింపలేదు. 70 సంవత్సరములు వారు బబులోనులో బానిసలుగా వుండిన తదుపరి యూదులు తిరిగి యెరూషలేము కోటను బాగుచేయునట్లు అంగీకరింపబడెను. అప్పుడు ఎజ్రా, నెహెమ్యా అనువారు ఉత్సాహముతోను దీక్షతోను తిరిగి రాజ్యము కట్టుటకు కూడుకొనగా, దేవుడు ఇశ్రాయేలీయులనందరిని ప్రోగుచేసెను. క్రీ.పూ॥ 166 నుండి 63 వరకుగల మధ్యకాలాన్ని మాకాబీ అని అందురు. ఈ కాలములో గ్రీకులు ఈ రాజ్యాన్ని నాశనముచేయచూచినను దేవుడు వారిని భంగపరచగా వారు తిరిగి ఇశ్రాయేలీయులకు శాంతిని తమ స్వాతంత్ర్యముకొరకు పోరాడినట్లు చరిత్ర చెప్పుచున్నది. ఈ కాలాంతమందు యూదులకు శాశ్వతముండు గొప్పవాడు పుట్టెను. అతడే అబ్రాహాము, దావీదులకియ్యబడిన వాగ్దానమై యూదా గోత్రమందు మరియ గర్భమందు జన్మించిన యూదుల మెస్సయాయైన "యేసు క్రీస్తు". తమ రాజ్యము రోమా దేశపు ఖఠిన శిక్షక్రింద బంధింపబడి హెచ్చు సుంకము చెల్లించుచున్న కాలమది. ఈ దేశము అప్పటికే అన్యాయముతో నిండియున్న సమయమగుటచేత తమ కొరకై జన్మించిన మెస్సయాయైన యేసు క్రీస్తును వారు పూర్తిగా తృణీకరించి (మత్తయి 23:22) యాజకులు ఆయనను సిలువ కప్పగించి మహాపాతకాన్ని తెచ్చుకొనిరి కొద్దికాలమందే యూదులు తమ ప్రభువుపై తిరుగుబాటుచేసినందున వారిపై సైన్యము పంపబడెను. అంతటితో యెరూషలేము నగరము పూర్తిగా నాశనముచేయబడెను. దేవాలయములు పడగొట్టబడెను. ఈ సారి ఏ ఒక్క యూదుడు కూడ తమ దేశమందు నివసించరాదని దేశబహిష్కరణ శాసించుటచే వారు చెదరిపోయిరి.

## పురాతనవస్తు పరిశీలనల ఋజువులు

**Archaeological Confirmation**

అబ్రాహామునుండి క్రీస్తువరకుగల ఇశ్రాయేలీయుల వంశపు చరిత్రను పాత నిబంధన లేఖనములెట్లు చెప్పుచున్నవో వాటిని క్లుప్తముగా వివరించాము. భక్తిహీనమైన ఈ దేశమునకు ప్రవక్తలును, ధర్మశాస్త్రమును బహుదుఃఖకరముగా నుండెడివి. దేవునియెడల వారి భక్తి విధేయతలు బహు తక్కువయని చరిత్ర చెప్పుచున్నది. కాబట్టి ఇట్టి బైబిలు చరిత్ర ఎంతవరకు నమ్మతగినవి? పరలోకమందున్న దేవునికి (తనకు తానుగా తెలియజేసుకొనిన సత్యమైన) భూమిమీదనున్న తన ప్రజలనుగూర్చిన నిర్ణయమేమైయున్నది? ఇట్టి ప్రశ్నలకు ప్రాచీన వస్తు పరిశోధనలు సంపూర్ణ ఋజువులతో సమాధానములనిస్తున్నవి. చెక్కబడిన అనేక ప్రాచీన పలకలపై ఆనాటి ప్రముఖులపేర్లను తేదీలతో సహా ఆయా ప్రాచీన సిధిలాల్లో త్రవ్వకమువల్ల బయల్పడినవి. ఐగుప్తు, అష్షూరు, బబులోను, ఇశ్రాయేలీయుల దేశాలలో అనేకనగరాలు, పల్లెలు త్రవ్వుటద్వారా బయల్పడిన అనేక వస్తువులు, రాతిపలకలు, అందలి వ్రాయబడిన భాషలు, వాటి తర్జుమాలు ఆనాటి ప్రజలనైపుణ్యత, వృత్తులు గమనింపబడి, ప్రతి చిన్న పరిశీలనలోను బైబిలుయొక్క అత్యున్నతమైన యధార్థాన్ని ఋజువుచేస్తున్నది.

గత 100 సంవత్సరముల క్రితమువరకు ఉన్నపట్టణముల, మనుష్యుల పేర్లు బైబిలునందు మాత్రమే కనుగొనగలము. ఈ విషయముచాలా మంది కట్టుకథగా భావించినప్పటికి, నిరూపించబడిన చరిత్రపుటలలో ఈ సంగతులకు స్థానముకలిగింది. ఉదా:- అబ్రాహాము పుట్టిన ఊరును కల్దీయుల పట్టణమందు ప్రస్తుత పురాతనవస్తు పరిశోధకులు దుకాణములు, ఇండ్లు మరియు పాఠశాలలను బయల్పరిచారు.

యాకోబు కుటుంబము ఐగుప్తునకు వెళ్ళుట, అచ్చట వారు గొప్ప సమూహముగా అభివృద్ధిచెందుటనుగూర్చిన బైబిలు సత్యాన్ని నైలునది ఒడ్డుననున్న ప్రాచీన నగరాలు, సమాధులు త్రవ్వుటద్వారా బయల్పడిన రాతిపలకలపైగల వ్రాతలు ఋజువుచేస్తున్నవి. కరువుకాలమందు ఇశ్రాయేలీయులు ఐగుప్తునకు పోవుట, కరువు సంభవించుట, వీటన్నిటికి పూర్తి ఋజువులు కలవు. తదుపరి వీరు బానిసలై అనుభవించిన

శ్రమలు బెబిలు చెప్పినట్లే చరిత్రపూర్తిగా ఒప్పుకొనుచున్నది.

మోయాబు రాజైన మేషా ఇశ్రాయేలు రాజునకు కప్పము చెల్లించనని తిరుగుబాటు చేసినట్లు బెబిలునందు 2వ రాజులు 3వ అధ్యాయమందు వ్రాయబడియున్నది. 1869లో క్లెయిన్ అను జర్మనీ వాడు మోయాబు దేశమందలి డెబ్బాన్ ప్రాంతమందు చెక్కబడిన కొన్ని రాతి పలకలను కనుగొనెను. వీటిని మోయాబీయుల రాళ్ళని అందురు. అందు (ఫొనేసీయుల లిపితో) మోయాబు రాజైన మేషా, తన దేవతయైన కెమోష్ ఏవిధముగా ఇశ్రాయేలీయులను ఓడించెనో అన్న విషయము వ్రాయబడియున్నది. ఈ సత్యము బెబిలునందు మోయాబీయులుచేసిన చిన్న కార్యాలెన్నింటినో ఋజువుచేస్తు ఇశ్రాయేలీయుల చరిత్రను స్పష్టపరుస్తున్నది.

ప్రాచీన కాలపు అష్షూరీయులు ప్రభువైన అష్షూర్ నసిర్-పల్ యొక్క నగరమందు సర్‌హెన్రీలెయార్డ్ అనునతడు పరిశోధనలుచేసి కనుగొనిన పురాతన వస్తువులు, వాటి పరిశోధనలు బెబిలు సత్యానికి ప్రధాన ఉదాహరణలైయున్నవి. దీర్ఘ ఘనముపలెనున్న స్థంభములమధ్యగల నల్లబల్లలపై ఇశ్రాయేలీయుల రాజైన యెహూ యొక్క ప్రతిమ, అతనికెదురుగా షాల్మనీషేర్ III కప్పము చెల్లించుచున్నట్లు చెక్కబడినది. అవియుగాక అష్షూరునందు కనుగొనబడిన అనేక పలకలపై యూదా రాజులైన అహాబు, హిజ్కియా, మనష్షే, మెనహేము, పెకహూ, హోషేయా అనువారి పేర్లు వ్రాయబడియున్నవి. ఈ విధముగా ఇశ్రాయేలీయులనుగూర్చిన బెబిలు చిత్రకు పరిశోధనల ఫలితములు సమానముగా నిలిచియుండుట చూచుప్రతివాడు ఇశ్రాయేలీయులు దేవుని ప్రజలని సులభముగా గుర్తించగలరు.

## రోమన కాలమునుండి ప్రస్తుతి ఇశ్రాయేలు దేశ అవతరణవరకు యూదుల చరిత్ర

**Jewish History from Roman times to the state of Israel**

క్రీస్తు పూర్వము 66లో రోమన్లు యూదా రాజ్యాన్ని జయించి, ఇశ్రాయేలీయులపై ఖఠినమైన చట్టాన్ని విధించారు. రోమన్ల మతాన్ని వీరికి అవలంభింపచేయుటకు కొరడాలతోను, మునికొలలతోను శిక్షించి, రోమా ప్రభువు పాలించుటచేత యూదులు తిరుగుబాటు చేసిరి. ఉదాహరణకు రోమా దేశానికి కలిగూలా ప్రభువుగానున్నప్పుడు ఇతడు అగ్రిప్ప స్నేహితుడగుటచేత తమ్మును ప్రేమతో చూడగలరనుకొని ఇశ్రాయేలీయులు సంతోషించువారుగాని, తానొక దేవతనని ప్రకటనచేసి, తన్ను పూజింపవలెనని కలిగూలా ఇచ్చిన ఆజ్ఞను వారు నిరాకరించుటద్వారా అనేక విధములుగా వీరిని శిక్షించుట జరిగెడిది.

అందుచేత యూదులలో సాహసకులనేకులు అసంతృప్తిచెంది విప్లవాన్ని ప్రోత్సహించుటచేత, క్రీ.శ. 70 సంవత్సరమున యెరూషలేమును తిరిగి రోమాసైన్యము ముట్టడివేసి, దేవాలయాన్ని కాల్చివేసి, యూదా రాజ్యాన్ని భయంకరమైనరీతిగా నిర్జనమైనట్లు చేసారు. 135వ సంవత్సరమందు యూదులనందరిని తమ దేశమందుండరాదని శాసించుటచేత బహుజనులు తమ దేశాన్నివదలి ఆయాదేశాలు చెదరిపోయి అచ్చట నివసించిరి. వారు చెదరిపోవుట నేటి సత్యముగా నిలిచియున్నది. అనేక యుద్ధములలో యూదులు ఖైదీలుగా పట్టబడి, ఆయాదేశాలు కొనుపోబడి బానిసలైరి. కానీ రానురాను వారు అదృష్టవశాత్తు మంచి వర్తక వ్యాపారస్తులైరి, స్పెయిన్, ఫ్రాన్సు నందు యూదులందరు ఏకమై యూదామతాన్ని తిరిగి ఆచరణలోనికి తీసుకొనివచ్చుట మొదలుపెట్టారు. వందలాది సంవత్సరముల బానిస జీవితమందు యూదులు అనేక విషయాలలో తమ నైపుణ్యతను చూపుటచేత ఆయాదేశాలు వారిని వాడుకొంటూ వచ్చారు. కాని రానురాను (యూదా మతానికెదురుగా) యూదులు వర్తక వ్యాపారములు చేయరాదన్న నిషేదాజ్ఞలను యూరప్ ప్రవేశపెట్టింది. రోమనుల సంఘము యూదులపై ప్రత్యేకమైన వ్యతిరేకత చూపేవారు. 1855లో పోపుపాలు నలుగురి యూదులను గుర్తించుటకు ఒక గుర్తును గెట్టోం వారు వస్త్రములపై ధరించునట్లు శాసించి క్రైస్తవులనుండి వారినే వేరుపరచుటకు ఉద్యోగములనుండి, కొన్ని హక్కులనుండి వారిని దూరపరచుటకు, ఈ గుర్తు సహకారిగా ఖఠిన చట్టాన్ని నియమించెను, అందుచేత మోషే ధర్మశాస్త్రాన్ని అవలంభించుట కష్టముగా నుండెడిది.

కాని ఫ్రెంచ్ విప్లవము రాగానే ఈ అడ్డంకులు చాలావరకు మెరుగుపడినవి. 1791 సెప్టెంబరు 28వ తేదీన ఫ్రెంచి జాతీయ సమావేశములో యూదుల నిషేదాజ్ఞలను పూర్తిగా

నిర్మూలించిరి. తదుపరి 1830లో ఇంగ్లాండు కూడా ఫ్రెంచ్ పద్ధతిననుసరించి యూదులకున్న అడ్డులన్నిటిని తీసివేసిరి. 1885లో డిరోత్స్ చెల్డ్ ప్రభువు ధనిక వర్ణములకు అధికారియై 1890లో యూదులకు పరిపాలనలో తప్ప అన్ని విషయాల్లోను అధికారరీత్యా అంగీకారాన్ని ఇచ్చెను. కాని అప్పట్లో యూరప్ నందలి యూదులు అదృష్టము లేనివారేరై. ఏలయనగా యూదులలో పెక్కువుంది యూరప్ తూర్పు భాగమైన రష్యా, పోలెండు రుమేనియాలో నివసించినవారు అనేక బాధలతో మరణించారు యూదుల శ్రమ తమకు చూడలేనంత గొప్ప బాధగా మిగిలిందని రష్యా దేశపు వ్యవసాయదారుడొకడు వర్ణించాడు. అప్పటి రష్యా; ప్రభువు శక్తి సామర్ధ్యములతో అభివృద్ధిచెందుటచే యూదులను చిత్రవధచేయుట సామాన్య విషయముగా పరిగణింపబడినది. ఈ విధముగా 20వ శతాబ్దము ప్రారంభమువరకు సాగించుచునేయుండెను. ఇది లేవి.కా. 26వ అధ్యాయము; ద్వితీ.కా. 28 అధ్యాయమందలి ప్రవచనాల నెరవేర్పు యూదులనేకులు అచ్చటనుండి తమ సమస్తమునువదలి పశ్చిమ యూరప్ దేశాలకు వారి వారి నిపుణత్వమునుబట్టి వారికి ఉద్యోగములనిచ్చి, ఆర్థిక, వ్యవహారిక విషయాలలో అనేక లాభాలు చేకూర్చింది.

ఏమైననూ యూదామతానికెదురుగా అనేక శ్రమలు వచ్చుటచే యూదులకు శాంతి, విశ్రాంతి లేకపోయింది. అప్పుడు సియోనిజం అను క్రొత్త సిద్ధాంతాన్ని లేవదీసి తద్వారా యూదునికి మతరీత్యాస్వేచ్ఛను, అభ్యాసాన్ని తన స్వదేశములో పొందునట్లు నిశ్చయించారు. కాని 1914-18 కాలపు భయంకర యుద్ధములో వారికి మరోదెబ్బ తగులుటచే - పాలస్తీనాలో యూదులకు రాజకీయ న్యాయసమ్మతమైన రాజ్యాన్ని నిర్మించుటే సియోనిజం యొక్క ప్రత్యేక ఉద్దేశ్యమైయున్నది అని వెల్లడిచేసారు.

పై విషయాన్ని అమెరికా బలపరచుటచే యూదులనేకులు అమెరికాకు వలసపోయారు. 1879లో 25000 యూదులు అమెరికాలో ఉండగా 1914లో 5,00,000 యూదులున్నట్లు తేలింది. కానీ 1914-18 సంవత్సరముల యుద్ధములో వేలాది యూదులను రష్యా చంపివేసింది. యుద్ధకాలమందు వారు నేర్పరులు కాకపోయినను, యూదులకు పౌరత్వమునిచ్చుటద్వారా పరిస్థితి కొంత అడ్డు తిరిగింది, బల్‌ఫూర్ ప్రకటన చేసిన 1939-1945ల మధ్య సియోనిజం తిరిగి కొంత పుంజుకొంది. దానితో బ్రిటన్ సియోనిజంకు కొంత మద్దత్తునిచ్చి వారి పవిత్రభూమినిగూర్చి అధికారయుతమైన ఆజ్ఞలనిచ్చి తమదేశానికి యూదులు రావలసినదిగా ప్రకటించారు. అప్పటిలో అరబ్బులకు యిట్టి అధికారయుత అంగీకారాన్ని బాధ కలిగించినను కొంత భూభాగాన్ని వారికి అప్పగించక తప్పలేదు.

1933లో జర్మనీ దేశస్తులు యూదామతానికి వ్యతిరేకముగా అనేక క్లిష్టపరిస్థితులను కల్పించిరి, అప్పటికి 13 సంవత్సరాలనుండి జర్మనీ అధికారి అయిన ఎడోల్ఫ్ హిట్లర్ ఉన్నపాటున యూదుల ఆస్థినంతటిని ప్రభుత్వములో కలిపివేయవలెనని నియమాలను ఏర్పరచెను. 1935 నూరింబర్గ్ చట్ట ప్రకారము జర్మనీ యూదులు తమ పౌరసత్వము కోల్పోయి జర్మన్‌లతో పెండ్లిచేసుకొనుట నిషేదింపబడిరి. 1938 నవంబరులో జర్మన్‌నందు యూదులు ఆరాధించు ఆలయము పడగొట్టబడెను. వేలాది యూదులు పారిపోయిరి. యూదుల ఆస్థిని ప్రభుత్వము కొల్లగొట్టెను. పుస్తకశాలలలోగాని, మ్యూజియంలలోగాని, రంగస్థలములలోగాని ఏ యూదుడు ప్రవేశింపకూడదు. ఇతరులతో ఏయూదుడు కలసి మెలసియుండరాదు. యూదుల పిల్లలెవరు పాఠశాలలో చదువరాదు అని హిట్లర్ ఖండితముగా శాసించి, ప్రపంచమందలి యూదులనందరిని నాశనముచేయనుద్దేశించాడు.

అట్టి భయంకర సమయాలలో నెమ్మదిగా అభివృద్ధిచెందుచున్న సియోనిజం నీరసించింది, జర్మనీ మొదటిసారిగా పొందిన విజయము మిలియన యూదులను దుఃఖసాగరములోనికి ముంచింది. స్త్రీ, పురుషులు, పిల్లలు గుంపులు గుంపులుగా విషవాయువు ఉంచబడిన పెద్దపెద్ద గదులలోనికి త్రోయబడి నాశనము చేయబడిరి. ఇదియే ఈ క్రింది ప్రవచన నెరవేర్పు.

కాబట్టి మీకు మేలుచేయుచు మిమ్మును విస్తరింపచేయుటకు మీ దేవుడైన యెహోవా మీయందు ఎట్లు సంతోషించెనో అట్లు మిమ్మును నశింపజేయుటకును, మిమ్మును సంహరించుటకును యెహోవా సంతోషించునుగనుక నీవు స్వాధీనపరచుకొనుటకు ప్రవేశించుచున్న దేశములోనుండి పెల్లగింపబడుదువు.

దేశముయొక్క ఈ కొనమొదలుకొని ఆ కొనవరకును సమస్త జనములలోనికి యెహోవా నిన్ను చెదరగొట్టును. అక్కడ నీ పితరులైనను ఎరుగని కొయ్యవియు,

రాతివియునైన అన్యదేవతలను పూజింతువు.

జనములలో నీకు నెమ్మది కలుగదు. నీ అరకాలికి విశ్రాంతి కలుగదు. అక్కడ యెహోవా హృదయకంపమును, నేత్రక్షీణతయు, మనోవేదనయు నీకు కలుగజేయును నీకు ఎల్లప్పుడు ప్రాణాభయము కలిగియుండును.

నీవు రేయింబగళ్ళు భయపడుదువు. నీ ప్రాణము నీకు దక్కును అను నమ్మకము నీకేమియు ఉండదు. నీ హృదయములో పుట్టుభయముచేతను, నీకన్ను చూచువాటిచేతను ఉదయమున అయ్యో ఎప్పుడు సాయంకాలమగునా అనియూ, సాయంకాలమున అయ్యో ఎప్పుడు ఉదయమగునా అనియు అనుకొందువు. (ద్వితి.కా. 28:63-67).

యూరఫ్ దేశాలన్నియు హిట్లరు ఆధీనములోనికి వచ్చుటచేత యూదులందరు రానైయున్న నాశనాన్ని గూర్చి వారి ఘోష ప్రతిధ్వనించింది. అట్లాంటిక్ సముద్రమునుండి వల్గావరకు నార్వేనుండి సిసిలీవరకు యూదుల హక్కులన్నిటిని రద్దుచేశాడు. అప్పుడు యూదులు పెట్టిన మొర్రను దేవుడాలకించాడు. జర్మనీ తిరిగి ఆయా దేశాల సైన్యాన్ని తమ చేతియందుంచుకొనుట మొదలుపెట్టింది. యుద్ధము ముగిసేవరకు దాదాపు 60,00,000 యూదులు హత్యగావింపబడిరి. అప్పటిలో సియోనిజం అభివృద్ధికి అవసరత ఎంతైనా ఉండెనుగాని యూదుల సమస్యకు పరిష్కార మార్గము లేకపోయింది.

కాని యూదులలో అనేకమంది నాయకులు అమెరికా సంయుక్త రాష్ట్రాలు, గ్రేట్ బ్రిటన్ దేశాలు తిరిగి తమ సియోనిజం ముందంజకు తోడ్పడవలసిందిగా కోరారు. 1917లో బ్రిటన్ విధేశాంగ మంత్రి ఆర్థర్ జేమ్స్ బల్ఫోర్.

పాలస్తీను యూదా ప్రజలకు జాతీయ దేశముగా పరిగణింపబడుటకు తమ అధికారము క్రిందనున్న ప్రభుత్వము ఇష్టతను స్థాపించుచున్నది. ఈ కర్తవ్యము మీద అధునాతనమైన సౌకర్యము సాగించుటకు ప్రయత్నముచేయుచున్నారు అని తెలియజేసాడు.

ఇట్టి సంపూర్ణమైన ఏర్పాట్లుకూడా దేవుడు నిర్ణయించిన ఉద్దేశ్యమే యిర్మీయా 31:31,32. బ్రిటన్ తన వాగ్దానాన్ని నిలుపుకోలేకపోయింది. వీటన్నిటికి అరబ్బు - యూదులమధ్య ఏర్పడిన సంభవములు ఎన్నడు సాధించలేని ఖఠిన సమస్యయైయుండెను.

తమ దేశానికి వెళ్ళి అచ్చట భూములను స్వయముగా మారెకట్టులోకొనుగోలు చేసే స్వేచ్ఛాయుత హక్కును జారీచేయవలసిందిగా యూదులు వత్తిడిచేసారు. వేలాది యూదులు తిరిగి తమ దేశానికి వరదవలె వచ్చుటచేత అటు అరబ్బులుగాని, ఇటు బ్రిటన్‌గాని ఏమియు చేయలేకపోవుటచేత తిరిగి పోరాటము ప్రారంభమాయెను. యూదులు వెంటనే యుద్ధానికి సిద్ధపడ్డారు. ఆ విధంగా వారు ధైర్యముతోనిలచి, వారి అభీష్టకోరికను తీర్చుకొని 1948, మే 14లో టెల్అవీవ్‌ను ఇశ్రాయేలు స్వాతంత్ర్య రాష్ట్రముగా తెలియజేసారు. మరియు ఇశ్రాయేలు రాష్ట్రము చెదరిపోయి దేశభ్రష్టులైన యూదులను చేర్చుకొనుటకు తెరచిన ద్వారమువలెనున్నది అని ప్రపంచమంతటా చాటించిరి.

ఈ విధముగా చెదరిపోయిన ఇశ్రాయేలీయులు తిరిగి ప్రోగుచేయబడుట మనకాలములో చూచుచున్న తీరు ప్రవచనపు గొప్ప నెరవేర్పుగా ఉన్నది.

ఇదిగో నాకు కలిగిన కోపోద్రేకముచేత మహారౌద్రముచేత నేను వారిని వెళ్ళగొట్టిన దేశములన్నిటిలోనుండి వారిని సమకూర్చి నివసింపజేసెదను (యిర్మీయా 32:37).

మే, 1948 నుండి ఇశ్రాయేలు దేశము సజీవమైన దేవునిని, ఆయన సత్యవాక్కును నిరాకరించలేని సాక్షిగా నిలిచియున్నది. యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ బలముగాను, క్రోధముతోనిండియున్న ఐగుప్తుగాని, తిరిగి తమ దేశానికి చేరుచున్న యూదులను అడ్డుపరచలేకపోయాయి. ఇశ్రాయేలీయులతో ఐగుప్తు యుద్ధముచేయుటకు శక్తివంతమైన ఆయుధాలను పెద్ద ఎత్తున రష్యా సహాయముచేసింది. నిపుణులైన అనేకమంది రష్యన్లు అరబ్‌వైమానిక, సైనికదళాలకు అధునాతనమైయుద్ధనైపుణ్యతతో శిక్షణనిచ్చింది. కాని 1967లో ఇశ్రాయేలు, అరబ్‌లకు జరిగిన ఆరుదినముల యుద్ధమందు ఇశ్రాయేలు సజీవమైనదిగా దేవుడు వారి వెనుకనుండి గొప్ప అద్భుతాన్ని జయాన్ని కల్గించాడు.

రాజకీయాల్లోను, ఆర్థికవిషయాల్లోను దేశము బలపడి అరణ్యము కస్తూరి పుష్పమువలె పూచి ఉల్లసించింది (యెషయా 35:1).

మృతసముద్రవ్యాపారము ధనమును సమకూర్చినది. అహోరాత్రులు వారుచేయుచున్న కృషిఫలించినది. టెల్అవీవ్, హైఫావంటి అనేక నూతననగరాలు తిరిగి

ఉజ్జీవింపబడుట ఇందలి ప్రత్యేకత. ఇశ్రాయేలు దేశపు సజీవత్వాన్ని సూచిస్తూ యాత్రిక సమూహాన్ని ఆకర్షిస్తున్నప్పటికి వారు ఇంకను దేవునిని మహిమపరచుటలేదు. ఆయనను పూజించుటలేదను సంగతి విచారకరమైనదే.

## దాని ప్రస్తుత పరిస్థితి – భవిషత్‌నందలి మహిమ

**Its Present position and Future Glory**

ఇశ్రాయేలీయుల పూర్వచరిత్ర, అందలి అదృష్ట, దురదృష్టాలు దేవుని ఏర్పాటుగానే మనము గుర్తించగలము వారి వర్తమాన భూతకాలముల స్థితి; భవిషత్ కాలానికి హామి యిస్తున్నది. ప్రవక్తయైన యెషయా దేవుని ఉద్దేశాన్ని స్పష్టముగా తెలియపరుస్తున్నాడు.

ప్రభువైన యెహోవా సెలవిచ్చునదేమనగా – ఏయే అన్యజనులలో ఇశ్రాయేలీయులు చెదరిపోయిరో అయా అన్యజనులలోనుండి వారిని రక్షించి, వారు ఎచ్చటెచ్చట ఉన్నారో అచ్చటనుండి వారిని సమకూర్చి వారి స్వదేశములోనికి తోడుకొనివచ్చిరి.

వారికమీదట ఎన్నటికిని రెండు జనములుగాను రెండు రాజ్యములుగా ఉండకుండునట్లు ఆ దేశములో ఇశ్రాయేలీయుల పర్వతములమీద వారిని ఏకజనముగాచేసి, వారికందరికి ఒక రాజునేనియమింతును.

తమ విగ్రహములవలనగాని తాము చేసియున్న హేయక్రియలవలనగాని యే అతిక్రమక్రియలవలనగాని వారికమీదట తమ్మును అపవిత్రపరచుకొనరు, తాము నివసించినచోట్లన్నిటిలో వారు మానకపాపములుచేయకుండ వారిని రక్షించి వారిని పవిత్రపరచెదను. అప్పుడువారు నా జనులగుదురు. నేను వారికి దేవుడనైయుందును.

నా సేవకుడైన దావీదు వారికి రాజును, వారికందరికి కాపరియొక్కడే యుండును. వారు నా విధులను అనుసరింతురు నా కట్టడలను గైకొని ఆచరింతురు. (యెహెజ్కేలు 37:21-24).

ఆ కాలమున సీయోనులోనుండి ధర్మశాస్త్రము, యెరూషలేములోనుండి యెహోవావాక్కు బయలువెళ్ళును. జనులు గుంపులు గుంపులుగావచ్చి, యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్ళుదముఠండి, ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును. మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు. (యెషయా 2:3).

మొదటిగా ఇశ్రాయేలీయుల తమ రాజ్యానికి తిరిగి చేరవలెనని వారి భవిషత్ సూచించుచున్నది. అప్పుడు ఒకటిగా సమకూర్చబడిన ఈ రాజ్యము అన్నిరంగములలోను సజీవమైన దేశముగా పరిగణింపబడుట ఇందలి మర్మము.

యెహోవా వాక్కు ఇదే – నిన్ను రక్షించుటకు నేను నీకు తోడైయున్నాను నిన్ను చెదరగొట్టిన జనములన్నిటిని నేను సమూలనాశనముచేసెదను గాని నిన్ను సమూళనాశనముచేయును. అయితే ఏమాత్రమును నిర్దోషినిగా ఎంచకుండనె నిన్ను మితముగా శిక్షించుదును. (యిర్మీయా39:11).

అన్నిటికంటెను ఉన్నతమైన దేసముగా ఇది పరిగణింపబడి మరల ఏ దేశముకూడా దానిని స్వాధీనపరచుకొనజాలనంతటి పరిపూర్ణత కలిగియుండుట నిశ్చయమని యూదా మత గ్రంథము పదే పదే వివరిస్తూ యూదులకు లోకమందలి అన్యజంగానికిగల భేదాన్ని నొక్కి చెప్పచున్నది. అదేమనగా వారి భవిషత్‌కొరకు మెస్సయాను రక్షకుడుగా ముందుగా నిశ్చయించుట ఇందలి ప్రాముఖ్యత. ఈ నాయకుడు వారికి ప్రధాన కార్యకర్తగాను, యాజకుడుగాను, రాజుగానుండి అన్నింటిలో సంపూర్ణత గలిగిన ఒకే వ్యక్తిగా మూర్తిభవించెను. మోషేవలే నాయకుడును, ఇశ్రాయేలీయులకు రాబోవు రాజుగానగును. ఇతడు అబ్రాహాముయొక్క ఏకైక సంతానమై, దావీదు కుమారుడగును.

ఇశ్రాయేలీయుల ప్రస్తుతతీరు వారి అభివృద్ధిని సూచిస్తు వికసిస్తున్న పుష్పమువలెనున్నది. ఈ రాజ్యము పూర్తిగా అభివృద్ధినొందుటకు ముందుగా గొప్ప విపత్తు ఎదుర్కొనవలసిన కాలము ఎదురగును. దానినే యాకోబు సంతతివారికి ఆపదతెచ్చు దినము (యిర్మీయా 30:7) అని ప్రవక్త యిర్మీయా ప్రవచించాడు. అన్ని రాజ్యములు ఇశ్రాయేలీయులకు వ్యతిరేకముగా యెరూషలేమునందు ప్రోగుపడి యుద్ధముచేయు దినముగూర్చి ముందుగా జెకర్యా: పట్టణము పట్టబడును. ఇండ్లు కొల్లపెట్టబడును. స్త్రీలు చెరపట్టబడుదురు, పట్టణములో సగమువుంది చెరపట్టబడిపోవుదురు. అయితే

శేషించువారు నిర్మూలముకాకుండ పట్టణములో నిలుతురు. (జెకర్యా 14:2) అని చెప్పెను. తమ్మును విడుదల చేయుటకు నియమింపబడిన పాలకుని కాలమునకు సంభంధించిన ప్రవచనమిది అప్పడు యెహోవా బయలుదేరి తాను యుద్ధకాలమున యుద్ధముచేయు రీతిగా అన్యజనులతో యుద్ధముచేయును మరియు యెహోవా సర్వలోకమునకు రాజైయుండును. ఆ దినమున యెహోవా ఒక్కడే అనియు, ఆయనకు పేరు ఒక్కటే అనియు తెలుపబడును. అట్టి విధముగా విడుదలచేయు రక్షకుడు దావీదు సంతానము నుండి వచ్చునని వాగ్దానముచేయబడిన రీతిగా అతడు ఇశ్రాయేలు సింహాసనాన్ని తిరిగి స్థాపించి మానవ రాజ్యాలన్నిటిని పడగొట్టును. నీ రాజు సమాధానవార్త అన్యజనులకు తెలియజేయును. సముద్రము నుండి సముద్రము వరకును - యూఫ్రటీసునది మొదలుకొని భూదిగంతమువరకు అతడు ఏలును (జెకర్యా 9:10).

## హామి

**The Guarantees**

గత రెండున్నరవేల సంవత్సరములలో ఇశ్రాయేలీయుల రాజ్యానికి గూర్చిన ప్రవచనము యధావిధిగా నెరవేరుటచేత అది భవిషత్‌ను గూర్చి ప్రవచింపబడినది తప్పక నెరవేరగలదను హామి యిస్తున్నది. ఏలయనగా వారు తప్పక ప్రవచన ప్రకారము మహిమపొందగలరు. మీరు సాక్షులు అని యెహోవా తానుఏర్పరచుకొనిన ఇశ్రాయేలీయులనుగూర్చి చెప్పెను. పూర్వకాలమున జరిగినవాటిని ఎవరు మీకు వినిపించుదురు? తాము నిర్దోషులమని తీర్పుపొందునట్లు తమ సాక్షులను తేవలెను. లేదా విని సత్యమేయని ఒప్పుకొనెను (యెషయా 43:9-10). దేవుని వాగ్దానములన్నియు ఎన్నడు మార్పుచెందనివని ఇశ్రాయేలీయుల చరిత్ర పరిశీలనలు బుజువుచేస్తున్నవి. యెహోవా ఆజ్ఞ యిచ్చినదేమనగా దివారాత్రములు వాటి సమయములలో ఉండకపోవునట్లు నేను పగటికి చేసిన నిబంధనను రాత్రికిచేసిన నిబంధనను మీరు భంగముచేయకలిగిన యెడల నా సేవకుడైన దావీదు సింహాసనముమీద కూర్చుండి రాజ్యపరిపాలన చేయు కుమారుడు అతనికి ఉండక మానడని అతనితో నేను చేసిన నిబంధన వ్యర్థమగును (యిర్మీయా 33:20). ఆ విధముగా సృష్టికర్త దావీదునకు ఇచ్చిన హామి ద్వారా విశ్వమంతయు సుస్థిరమైన ధర్మశాస్త్రముద్వారా పాలింపబడునని యిర్మీయా చెప్పచున్నాడు.

మూడవ హామి అపొస్తలుడైన పౌలు ఏథేన్సువాసులకు ఈ విధముగా చెప్పచున్నాడు - ఎందుకనగా తాను నియమించిన మనుష్యునిచేత నీతిననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించియున్నాడు. మృతులలోనుండి ఆయన లేపినందున దీని నమ్ముటకు అందరికి ఆధారముకలుగజేసి యున్నాడు (అపొ.కా. 17:31). క్రీస్తు పునరుత్థానము ఎట్టి అనుమానములేని పరిపూర్ణ ఋజువులుకలిగియున్నది. ఇదే క్రైస్తవుని ప్రధాన ఆధారమైయున్నది. ఇట్టి ఆధారము పునరుత్థానుడై పరమునుండి భూమికి వచ్చి దేవుని రాజ్యాన్ని స్థాపించి అబ్రాహాము వాగ్దానాన్ని నెరవేర్చనైయున్న క్రీస్తుద్వారా కలుగుచున్నది ఏమనగా భూమిమీదనున్న జనములన్నియు నీ (అబ్రాహాము) సంతానముద్వారా ఆశీర్వాదింపబడును.

## వ్యక్తిగతమైన ప్రధాన భాద్యత

**The Personal Bearing of the Subject**

ఈ అంశములో ఒక ప్రధాన విషయాన్ని ఇంకా వివరించవలసివుంది. ఏర్పరచిన తన ప్రజలైన యూదులద్వారా క్రైస్తవుని నిరీక్షణకు దేవుడెట్టి సంబంధాన్ని కలిగించాడు? అను ప్రశ్న తట్టవచ్చు. దానికి సమాధానము బహుచిన్నది. ఇశ్రాయేలీయుల నిరీక్షణను కలిగియున్నారో దానిని వివరిస్తున్నాడు (అపొ.కా. 28:20). యేసు తన మహిమతో సింహాసనముపై కూర్చుండునప్పడు తనతోపాటు తన పండ్రెండుమంది శిష్యులను ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రములను ఏలుటకు కూర్చుండునిత్తునని వాగ్దానముచేసెను. ఈ వాగ్దానము వారికేగాక అనుచరులందరికి పాలుపొందింపజేసెను. మరియు తమ ఇండ్లనైనను తమకు కలిగినదానినంతయు నా నామము నిమిత్తము విడిచిపెట్టు ప్రతివాడును నూరురెట్లు పొందును. ఇదియేగాక నిత్య జీవమును స్వతంత్రించుకొనును (మత్తయి 19:20).

అనేక శతాబ్దముల వరకు యూదా జనాంగానికి దైవ వాగ్దానము స్థిరపరచబడినది. అపొస్తలుల కాలములో అన్యజనులు కూడా ఆ వాగ్దానాన్ని విశ్వసించుటకు వారికి వ్యాపింపజేసిరి. కాని యూదులు విశ్వాసములేని దేశముగా పరిగణించుటచే ఆ వాగ్దానము

అన్యజనాంగములకు మార్గమై అందువారు ప్రవేశించిరి. యూదులు నిరాకరించుటచేతనే రక్షణ అన్యజనులదాయెనని పౌలు చెప్పుచున్నాడు. వారిని విసర్జించుట లోకమును (అన్యులు) దేవునితో సమాధానపరచుట ఆయనయెడల వారిని చేర్చుకొనుట ఏమగును? మృతులు సజీవులైనట్టే అగునుకదా? (రోమా 11:5). ఈ మాటలు పౌలు చెప్పినను, అవి క్రీస్తు తన అనుచరులకిచ్చిన వాగ్దానము గూర్చిన గూఢార్థమైయున్నది. క్రీస్తు రాకడ వారి సజీవత్వాని సూచించుచున్నది. అనగా వారు తిరిగి పూర్ణ అభివృద్ధిచెంది అంజూరపుచెట్టువలె చిగురింతురు. అందుకే వారి అభివృద్ధిని అంజూరపుచెట్టుతో క్రీస్తు పోల్చి వివరించాడు. అంజూరపు వృక్షములను చూడుడి అవి చిగురించుటచూచి వసంతకాలమప్పుడే సమీపమాయెనని మీరు తెలిసికొందురు కదా? అంజూరపుచెట్టు ఇశ్రాయేలీయుల దేశమునకు గుర్తుగా బైబిలు సూచిస్తుంది. ఈ గుర్తులన్నియు సంభవించునప్పుడు అవి నిజమైన విశ్వాసిని ప్రోత్సహించుచున్నది. ఏలయనగా మీరు ధైర్యముతెచ్చుకొని మీ తలలెత్తుడి. మీ విడుదల సమీపించుచున్నదనెను (లూకా 21:28-30).

దేవుడిచ్చిన సువార్త వర్తమానము వినుటకు అంగీకరించు ప్రతివానిని ఆయన కృపతో ఆహ్వానించుచున్నాడు. ఇది ఎంతో విలువగలది! చెవియొగ్గి నా యొద్దకురండి మీరు వినినయెడల మీరు బ్రతుకుదురు నేను మీతో నిత్యనిబంధన చేసెదను. దావీదునకు చూపిన శాశ్వత కృప మీకు చూపుదును (యెషయా 55:3) గ్రహించుచున్న నీవు అబ్రాహామునకు చేయబడిన వాగ్దానములో పాలివాడనైయుండగోరినయెడల క్రీస్తు ఏర్పరచిన మార్గముగుండా దానిలోనికి ప్రవేశించుము.